**పోలీస్ కమీషనర్ కార్యాలయము, విజయవాడ సిటీ**

**పత్రికా ప్రకటన** **తేది.02-02-2022.**

**కోవిడ్ కారణంగా మృతి చెందిన హోంగార్డు కుటుంబాల వారి పిల్లలకు హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ వారి సహకారంతో మెరిట్ స్కాలర్‌షిప్ క్రింద ఆర్థిక సహాయం అందించిన పోలీస్ కమీషనర్ గారు**

కోవిడ్ నియంత్రణలో భాగంగా ఫ్రంట్ లైన్ వారియర్స్‌గా ఉండి విధులు నిర్వహిస్తూ ప్రాణాలు కోల్పోయిన హోంగార్డు కుటుంబాలలోని పిల్లలకు హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ వారి సౌజన్యంతో కోవిడ్ కారణంగా అసువులు బాసిన హోంగార్డుల పిల్లలకు మెరిట్ స్కాలర్‌షిప్‌ను ది.02.02.2022వ తేదీన విజయవాడ నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్., గారి చేతుల మీదుగా చెక్‌లను అందించడం జరిగింది.

ఈ క్రమంలో విజయవాడ నగరంలోని హోంగార్డు యూనిట్ నందు హోంగార్డులుగా విధులను నిర్వహిస్తూ కోవిడ్ కారణంగా మృతి చెందిన జి.రాజు, హెచ్.జి-1178 గారి కుమార్తె ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న జి.తవితకు రూ.21,000/-ల నగదు చెక్‌ను మరియు టి.వి.రాఘవరావు, హెచ్.జి-875 గారి కుమార్తె, బి.ఎస్.సి. మూడవ సంవత్సరం చదువుతున్న టి.దివ్యకు రూ.30,000/-లు నగదు గల చెక్‌లను పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్., గారు అందజేసి, కోవిడ్ కారణంగా మృతి చెందిన హోంగార్డు కుటుంబాలలోని వారి పిల్లలను గుర్తించి మెరిట్ స్కాలర్‌షిప్ అందించి సహాయం చేయుటకు ముందుకు వచ్చిన హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ వారిని అభినందించడం జరిగింది. అలాగే కోవిడ్ బాధిత హోంగార్డు కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు.

ఈ కార్యక్రమంలో హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ యాజమాన్యం విజయవాడ, ఏరియా హెడ్ శ్రీ డి.రవి, ఆంధ్ర మరియు తెలంగాణ జోనల్ హెడ్ శ్రీ జోస్ స్టిఫెన్, ఆంధ్ర మరియు తెలంగాణ ఏరియా హెడ్ శ్రీ సత్యనారాయణ గార్లు పాల్గొన్నారు.

-- xx --